తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
20 అక్టోబర్ 2025
పేజీలు : 08

# వెలుగు జిలుగుల దీపావళి

- నేడు దీపావళి పర్వదిన వేడుకలు....
- మార్కెట్లో ప్రమిదలు, బంతిపూలు, టపాసులకు భలే గిరాకీ...







చెన్నారావుపేట, అక్టోబర్ 19 (జనం సాక్షి): చెడుపై మంచిని సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి ఏటా దీపావళి పండుగను జరుపుకుంటారు. ఆనందోత్సాహాల నడుమ అందరూ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా దీపావళి వేడుకలను మహా సంబురంగా నిర్వహిస్తారు. నేడు సోమవారం దీపావళి, హారతులు, లక్ష్మీ పూజలు, నోములను జరుపుకునేందుకు గ్రామాల్లోని ప్రజలు సిద్ధమయ్యారు. దీపం జ్ఞానానికి ప్రత్యేకగా భావిస్తారు. ఏ శుభకార్యం జరిగిన జ్యోతి ప్రజ్వలన చేయడంతోనే మొదలవుతుంది. దీప కాంతిని త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు ప్రతికలుగా కొలుస్తారు. దీపం సాక్షాత్తు లక్ష్మీదేవి. దీపావళి నాడు జగత్తునంతటిని కాంతిమయం చేస్తుంది. చతుర్దశి మొదలు మూడు రోజులు మనోహరమైన దీపాలను ఇంటి ముంగిట, దేవాలయాల్లో, మఠాలల్లో, ప్రాకారాలలో, గోశాల, విధుల వెంబడి వెలగించాలని శాస్త్రాలు చెబుతున్నాయి. దీపావళి అంటే దీపాల వరసగా చెప్పుకోవచ్చు. దీపావళికి శోభనిచ్చే విధంగా టపాసులు అమ్మకాలు, నోరూరించే మిఠాయిలు, దుకాణాలను విద్యుత్ దీపాల కాంతులతో వెలగిపోయే విధంగా ముస్తాబు చేస్తుంటారు. దీపావళి పండుగ మన రాష్ట్రం తో పాటు వివిధ రాష్ట్రాల్లో కూడా ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. దక్షిణ భారతదేశంలో బలి చక్రవర్తిని అణచిన మహావిష్ణువు విజయంగా... కొందరు నరకాసుర వధ చేసి శ్రీకృష్ణ విజయంగా పండుగను జరుపుకుంటారు. కేరళ రాష్ట్రంలో బలి చక్రవర్తిని జయించిన విజయోత్సవంగా, తమిళనాడులో తెల్లవారుజామున లేచి నరక చతుర్దశి ఘనంగా జరుపుకుంటారు. అదేవిధంగా కర్ణాటకలో మూడు రోజుల పాటు పండగ జరుపుకుంటే రాజస్థాన్ లో ధన్ తేరాస్ గా జరుపుకుంటారు. మహిళలు ఆరోజు నగలను నదిలో శుభ్రం చేసి లక్ష్మీదేవిగా పూజిస్తారు. అన్ని రకాల వంటలు పిల్లికి నైవేద్యంగా పెడతారు. గుజరాత్ లో పిండి వంటలతో లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. మహారాష్ట్రలో లక్ష్మీ పూజ, గణేష్ పూజ జరుపుతారు. మార్వాడీలు దీపావళి రోజు నుంచే కొత్త ఖాతాలు ప్రారంభిస్తారు. ఉత్తర భారతదేశంలో మహాలక్ష్మికి దక్షిణాదిలోని కేరళలో పాతాళం నుంచి బలి మహారాజు భూమిపైకి వచ్చి దర్శనమిస్తాడని భావిస్తారు.

దీపావళి పండుగ అంటే ఎన్నెన్నో కథలు ఉన్నాయి. తండ్రి ఆజ్ఞ ప్రకారం శ్రీరాముడు 14 సంవత్సరాలు అరణ్యవాసానికి వెళతాడు. అక్కడ లంకాధిపతి రావణుడు రాముడు లేని సమయం చూసి సీతమ్మవారిని ఎత్తుకుపోయి లంకలో బంధిస్తాడు. ఇది తెలుసుకున్న రాముడు వానర సైన్యంతో వెళ్లి రావణాసురుడుని ఓడించి సీతమ్మను తీసుకువస్తాడు. అరణ్యవాసం పూర్తి కావడంతో అయోధ్య నగరానికి తిరిగి వచ్చిన సందర్భంలో నగర ప్రజలు సంతోషంగా తమ ఇళ్లలో దీపాలు వెలిగించి టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేస్తారు. అలా దీపావళి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే చిరకాలం జీవించాలనే ఆశతో అమృతం కోసం దేవతలు రాక్షసులు కలిసి పాల సముద్రాన్ని చిలుకుతుంటారు. అమృతం కంటే ముందుగా సముద్రం నుంచి లక్ష్మీదేవి ఉద్భవిస్తుంది. అమ్మవారు జన్మించిన ఈరోజు ఇంటి నిండా దీపాలు వెలిగిస్తే లక్ష్మీదేవి అనుగ్రహంతో సిరిసంపదలు లభిస్తాయని ప్రజల విశ్వాసం. మరో కథలు వ్యాపార యుగంలో రాక్షసుడు వరగర్వంతో ముల్లోకాల దేవతలను, ప్రజలను ముప్పు తిప్పలు పెడతాడు. అతడి ఆగడాలను శ్రీకృష్ణుడు రంగంలోకి దిగి నరకాసురున్ని వధిస్తాడు. దాంతో ప్రజలు సంతోషంగా దీపాలను వెలిగించి పండుగలా జరుపుకుంటారనేది మరో కథనం. పాండవులు కౌరవులతో జూదమాడి ఓడిపోవడంతో 12 సంవత్సరాల అరణ్యవాసం, ఏడాది అజ్ఞాతవాసానికి వెళ్లాల్సి వస్తుంది. సుదీర్ఘకాలం తర్వాత పాండవులు తిరిగి రాజ్యానికి చేరుకోవడంతో ప్రజలు సంతోషంగా దీపాలు వెలగించి స్వాగతం పలుకుతారు. ఇదే దీపావళి అయిందని మరికొందరి నమ్మకం. ఇలా రకరకాల కథలు దీపావళి పండుగ రోజు చెబుతుంటారు.

దీపావళి ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. నోములు, వ్రతాలతో సందడిగా కనిపిస్తుంది. దీపావళి రోజున గృహాల్లో వ్యాపార సముదాయాల్లో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మిగతా 4లో..



## ఇలా వదిలేస్తే ఎలా....

**ఆత్మకూర్, అక్టోబర్ 19 (జనం సాక్షి):** ఆత్మకూర్ మండలం హౌస్ బుజుర్గు గ్రామంలో గత ప్రభుత్వం లో మొదలు పెట్టిన రోడ్డు కాంట్రాక్టర్ సమ్మరావు రోడ్డును సగంలో వదిలేసే వచ్చిన నిధులు తీసుకొని రోడ్డు పనిని అసంపూర్తిగా వదిలేశారు. రోడ్డు ఇలా ఉండడం వల్ల తరచూ వాహనాలు ప్రమాదానికి గురి అవుతున్నాయి.పరకాల ఎమ్మెల్యే ని రోడ్డు వెయ్యాలని గ్రామ నాయకులు ఎన్నొ సార్లు విన్నవించుకున్న కూడా ఫలితం లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కాంట్రాక్టర్ తీసుకొని సగం రోడ్డు అధ్వన్నంగా వేసి రోడ్డును అసంపూర్తిగా వదిలేశారని గ్రామప్రజలు తెలియజేస్తున్నారు. సంబంధించిన అధికారులు నిమ్మకు నీరెట్టినట్టు ఉండడానికి గల కారణం ఏమై ఉంటుంది. మాకు వెంటనే స్పందించి రోడ్డును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని సంబంధించిన అధికారులను తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు షేక్ సలీం పాష ,షేక్ అజ్మత్, షేక్ బాషా సయ్యద్ సర్దార్ సయ్యద్ మదార్, సయ్యద్ కౌసర్,నీలా విశ్వం(రాకేష్),ముత్యాల కార్తీక్,ముత్యాల అరవింద్ ,కుక్కల పైడి, నేరెళ్ళ బన్నీ,మీనుగు పవన్ ,మీనుగు అఖిల్,మాస్కుల అంజి, సయ్యద్ షేర్ అలి, సయ్యద్ అజాత్ ఉన్నారు.

## రామ చిలుక అను నేను @ 390 డిగ్రీస్!

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి)** : మీకు ఒక విషయం తెలువక పోవచ్చు పక్షి జాతుల్లో రామ చిలుకలు తమ మెడలను గుండ్రంగా అటూ ఇటూ తిప్పుతుంటాయి. కానీ ఎవరూ ఈ విషయం గమనించరు. మామూలుగా రామచిలుకలు చెట్టు కొమ్మ పైనో లేకో ఆకాశంలో ఎగురుతూ మనకు నిత్యం కనిపిస్తుంటాయి. కానీ చిలుకలు తమ మెడలను అటూ ఇటూ తిప్పడం చూసి ఎరుగం. ఇప్పుడు మీరు ఈ చిత్రంలో చూస్తున్నది ముమ్మాటికీ నిజం. రాజసంగా మేము ఇలా కూడా ఉంటాము అని ఈ చిలుక చెప్తుంది. ఈ చిత్రంలో ప్లం హెడెడ్ పారాకీట్ అనే రామ చిలక తాను నివసిస్తున్న ఓ చెట్టు తొర్రలో తన తలకాయను 360 డిగ్రీస్ గుండ్రంగా తిప్పి రాజసంగా కెమెరాకు ఫోజులిచ్చింది. ఈ చిత్రాన్ని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ ఆదివారం ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో తన కెమెరాల్లో బంధించాడు.



# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, అక్టోబర్ 19, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 352వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం పేరు చెప్పుకోవడానికి ఇష్టపడని గుప్త దాత (సౌదీ) పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించామన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దాత హనుమండ్ల బుచ్చయ్య, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, గన్నెవరం తిరుమల చారి, సిద్దమల్ల రఘు, అక్షిత, మేడిపల్లి రమేష్, ఎండీ మొయిన్, చందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

# చర్చిలో కోతకాలపు పండుగ వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చిలో ఆదివారం కోతకాలపు పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వరంగల్ గ్రూప్ చైర్ పర్సన్, భూపాలపల్లి పాస్ట్రేట్ చైర్ పర్సన్ ఆర్ఎస్ సుప్రియ సర్వేశ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ మతబోధనలు చేశారు. సభ్యులందరూ దేవుని మహిమార్థమై బాధ్యతతో అందరూ అన్ని కార్యక్రమాల ఏర్పాట్లలో సహకరించాలని కోరారు. అదేవిధంగా వివిధ కార్యక్రమాల నిర్వహణకు గాను కానుకలు అందజేసి దేవుని దీవెనలు పొందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి ఎస్ జోసఫ్ కిషోర్ అయ్యగారు, పాస్ట్రేట్ సెక్రెటరీ ఎం. రవికుమార్, ట్రెజరర్ డి. మొగిలి తోపాటు క్రైస్తవ మతస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**పరకాల, అక్టోబర్ 19 (జనంసాక్షి):** పరకాల రూరల్ మండలం నాగారం గ్రామానికి చెందిన కూరాకుల సారమ్మ, బండారి ఎల్లయ్య ఇటీవల మరణించగా ఆదివారం రోజున వారి దశదినకర్మ కార్యక్రమాలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచబోయిన బాబు యాదవ్,సీనియర్ నాయకులు బాలాజీ మురళి క్రిష్ణ ,భూత్ అధ్యక్షులు వంగ బిక్షపతి ,మహేందర్ రెడ్డి , గొట్టే మొగిలి, నాయకులు గాజర్ల రాజేందర్, కోరుకొప్పుల సదానందం, ఎల్లాస్వామి కార్యకర్తలు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ హంతకున్ని కఠినంగా శిక్షించాలి

- కానిస్టేబుల్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
- ఎంసిపిఐయూ డిమాండ్



**బెల్లంపల్లి, అక్టోబర్ 19, (జనంసాక్షి):** పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను హత్య చేసిన హంతకున్ని కఠినంగా శిక్షించాలని, కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయూ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ లో శనివారం జరిగిన కానిస్టేబుల్ హత్యను పూర్తిగా ఖండిస్తున్నాం అన్నారు. కానిస్టేబుల్ ప్రమోదును చంపిన షేక్ రియాజ్ అనే వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. 24 గంటలు ప్రజా సేవలో ప్రజలకు అంకితమై ప్రజలకు సేవ చేస్తున్న పోలీసులపై దాడి చేయడం అనేది క్రూరమైన చర్యగా భావిస్తున్నాం అన్నారు. పోలీస్ వ్యవస్థ లేకుంటే తెలంగాణ రాష్ట్రం దోపిడీలకు, దొంగతనాలకు అడ్డగా మారుతుందన్నారు. పోలీస్ కానిస్టేబుల్ ని హతమార్చడం రాష్ట్రానికే చెడ్డ పేరని అన్నారు. ప్రజలు సెల్ఫీలకు, వీడియోలకు అంకితం అయ్యి అక్కడ జరుగుతున్న హత్యను చోద్యం చూస్తూ చిత్రీకరించడం చాలా బాధగా ఉందన్నారు. మనకోసం అహర్నిశలు కష్టపడుతున్న పోలీసులకు కూడా మన సహాయ సహకారాలు తప్పనిసరిగా ఉండాలని, వారు కూడా మనలాగే సామాన్య ప్రజలు కాబట్టి ప్రజలు కూడా అర్థం చేసుకొని ఒక పోలీసులు అనే కాకుండా ఆ సంఘటన స్థలంలో ఎవరున్నా వీడియోలు చిత్రీకరించే ముందు ఒక ప్రాణాన్ని కాపానే ఆలోచన చేయాలన్నారు. ఎవరైతే ఈ పోలీస్ కానిస్టేబుల్ హత్యకు కారణమయ్యారో అతనికి కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం తరపున 50 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా కే.జీ.కే.ఎస్ 68వ ఆవిర్భావ దినోత్సవం

- ఏజెన్సీలో గౌడ సొసైటీలను పునరుద్ధరించాలి
- చెరుపల్లి గౌడ కులస్తుల ఆధ్వర్యంలో



**మంగపేట అక్టోబర్ 19(జనంసాక్షి):** ఏజెన్సీలో రద్దు చేయబడిన గౌడ సొసైటీలను వెంటనే పునరుద్ధరించాలి అని చెరుపల్లి కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు గౌడ కుల పెద్దమనిషి బొంబోతుల సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం కల్లుగీత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధానాలు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లుల ఆదేశాల మేరకు మండలంలోని చెరుపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికుల సంఘం 68 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించగా గౌడ కుల పెద్దమనిషి బొంబోతుల సత్యం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి టు వీలర్ బైక్ లు ఇవ్వాలని అన్ని సొసైటీలకు 10 ఎకరాల భూమిని ఇవ్వాలని అలాగే ఏజెన్సీ గీత సొసైటీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకొని ఏజెన్సీ గ్రామాల్లో రద్దు చేయబడిన సొసైటీలను పునరుద్ధరణ చేసి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని వారు అన్నారు. ఏజెన్సీ గీత కార్మికులందరికీ సెప్టి మొకులు తక్షణమే అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చెరుపల్లి గౌడ కుల పెద్దమనిషి బొంబోతుల సత్యం గౌడ్, కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు గాజుల ఈశ్వరయ్య గౌడ్, గంట దేగరాజు గౌడ్, గంట చిట్టిబాబు గౌడ్, రామగాని నరేందర్ గౌడ్, ఓరుగంటి ఏడుకొండలు గౌడ్, అనపర్తి సమ్మయ్య గౌడ్, అనపర్తి శ్రీనివాస్ గౌడ్, అనపర్తి శేఖర్ గౌడ్, ఓరుగంటి రాంబాబు గౌడ్, బూర రాంబాబు గౌడ్, బూర సతీష్ గౌడ్, చెవుగాని సతీష్ గౌడ్, పాల్గొన్నారు.

# బాధిత మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన్



**చెన్నారావుపేట, అక్టోబర్ 19(జనంసాక్షి):** పత్తి నాయక్ తండ గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్ ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్ తల్లి సుక్కమ్మ అనారోగ్యంతో మరణించింది. ఆమె మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, మాజీ ఉప సర్పంచ్ ఊరుగొండ లింగస్వామి, మాజీ వార్డ్ మెంబర్స్ మురహరి శంకర్, దయ్యాల లింగమూర్తి, మొగులోజు దామోదర్, జాటోతు రఘు, దారావత్ బీమా, గ్రామ కాంగ్రెస్ నాయకులు మారాతి శ్రీను, దారావత్ రాములు, మిల్కూరి రవీందర్ రెడ్డి, ఊరుగొండ కుమార స్వామి, గోనె కుమారస్వామి, సింగరబోయిన రాజు, అయిత తిరుపతి, బోడ స్వామి, గోనె రాజన్న, దారావత్ బద్రు, తదితరులుపాల్గొన్నారు.

# కేడల ఆన్వికి "నాట్య మయూరి" అవార్డు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** ఆలిండియా డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్టివల్‌లో వరంగల్ నగరంలోని రంగశాయిపేటకు చెందిన కేడల ఆన్విని ప్రతిష్టాత్మక "నాట్య మయూరి" అవార్డు వరించింది. నృత్యాలయ నాటక కళా సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించిన పోటీల్లో ఆన్వి నృత్య ప్రదర్శన ఇచ్చి నాట్య గురువుల ప్రశంసలందుకున్నారు. ఈ పోటీల్లో ఆన్వి తన నాట్య గురువు ఎ.శివకుమార్‌తో పాటుగా, తన తల్లిదండ్రులు కేడల అశ్విన్- డాక్టర్ అనూషతో కలిసి ఈ అవార్డును అందుకున్నారు. ఖిలా వరంగల్ పీఏసీఎస్ ఛైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ ల మనుమరాలైన కేడల ఆన్వి "నాట్య మయూరి" అవార్డు అందుకున్న సందర్భంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, టీచర్లతోపాటు, మున్నూరుకాపు సంఘం, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**శాయంపేట ,అక్టోబర్ 19 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రం లోని 1999-2000 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తమ తోటి స్నేహితుడు మారపెల్లి బాబు (కానిస్టేబుల్) అనారోగ్య కారణాల వలన మృతి చెందగా స్నేహితులు 13,500/- రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏమిశెట్టి సురేందర్, సామల రామక్రిష్ణ, ప్రదీప్ ,కందగట్ల సంతోష్, మార్త సుమన్ ,నల్లెల ఈదేందర్, పోలబోయిన రాజేందర్, మాదారపు సూర్యప్రకాష్, కందగట్ల మహేష్, బాసని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లిలో బీసీల తాత్కాలిక జేఏసీ కమిటీ ఏర్పాటు

**ముల్కనూరు అక్టోబర్ 19 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఆదేశాల మేరకు భీమదేవరపల్లి మండల బీసీల తాత్కాలిక జేఏసీ కమిటీని ఆదివారం ముల్కనూరు ప్రజా గ్రంథాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎదలాపురం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ పిలుపు మేరకు పార్టీలకతీతంగా వెనుకబడిన వర్గాల హక్కుల సాధనకై కృషి చేయాలని కమిటీ సభ్యులు సంకల్పబద్ధమయ్యారు. గౌరవ అధ్యక్షులుగా మాజీ జెడ్పీటీసీ వంగ రవీందర్, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ,ముల్కనూర్ నర్సింగ్ హోమ్ డాక్టర్ టి.సుధాకర్, బీఅర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అదరి రవీందర్,ఉషకోయిల ప్రకాష్, సిపిఐ మండల అధ్యక్షులు ఆదరి శ్రీనివాస్, శ్రీరామజూ శ్రీనివాస్ బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామజూ శ్రీనివాస్,బీజేపీ జిల్లా నాయకులు పైడిపల్లి పృథ్వీరాజ్,కాంగ్రెస్ జిల్లా నాయకురాలు, చిదురాల సరూప, బీఆర్ఎస్ నాయకురాలు అప్పని పద్మ,బీజేపీ నాయకులు గద్ద సమ్మయ్య,సంఘ సంపత్,పాత్రికేయులు ఈనాడు స్వామి, సుంచు ఐలయ్య, కుదురుపాక సాదన్, దొంగల కుమారయ్య, ధర్నా శ్రీనివాస్,అప్పని బిక్షపతి,దస్తరి శ్రావణ్ కుమార్,శనిగరపు సదానందం,ముత్యం అశోక్,పొన్నాల మురళి, జక్కుల



అనిల్ యాదవ్,పెద్దబోయిన హరికృష్ణ యాదవ్, లెంకలపల్లి అనిల్ యాదవ్, గుడికందుల రాజు,జక్కుల రాజు యాదవ్,రవి, కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్సాన్ పల్లి నూతన యూత్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ ఎన్నిక



**మల్హార్, అక్టోబర్ 19 (జనంసాక్షి):** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఆదివారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి మండల రాహుల్, మాజీ సర్పంచ్ గూగులోత్ జగన్ నాయక్ ల ఆధ్వర్యంలో అన్సాన్ పల్లి యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్సాన్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కుడుముల శ్రీనివాస్ రెండో సారి ఎన్నికవగా ఉపాద్యక్షులుగా అల్లూరి మధూకర్, ప్రదాన కార్యదర్శిగా నాంసాని కుమార్, కార్యదర్శిగా జాటోత్ సమ్మయ్య, కోశాధికారిగా కాసర్ల రమేష్, అధికార ప్రతినిధిగా భూక్యా శ్రీనివాస్, ప్రచార కమిటీ కన్వీనర్ గా బోయిని నవీన్, కార్యవర్గ సభ్యులుగా సజ్జల సురేష్, అల్లూరి రమేష్, ఇంజాపూరి శ్రీనివాస్, దూలం శ్రీనివాస్, సురేష్, రజినీకాంత్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం సులోచన, పిఏసిఎస్ డైరెక్టర్ సర్వనాయక్, మాజీ ఎంపీటీసీ భూక్య స్వప్న రఘు, బూత్ కమిటీ అధ్యక్షులు నానుమాల కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ గ్రామంలో జామ్ మసీదు గ్యార్ మీ

- ఏరుకొండ రవీందర్ గౌడ్ ఉత్సవానికి ప్రత్యేక ఘనతను చేకూర్చారు

**ఆత్మకూర్, అక్టోబర్ 19 (జనంసాక్షి):** ఆత్మకూర్ గ్రామంలో పవిత్రతతో జరుపుకునే జామ్ మసీదు గ్యార్ మీ పండుగ ఈసారి మరింత ఆకర్షణీ యంగా సాగింది. ఈ ఉత్సవానికి ఘనతను ప్రధాన అతిథి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ సామాజిక సేవకు డు ఏరుకొండ రవీందర్ గౌడ్ చేకూ ర్చారు. గ్రామ పెద్దలు, ఎండీ బదరు, ఎండీ ఫసి, ఎండీ యూసఫ్, ఎండీ అక్బర్, ఎండీ ఖలీద్, ఎండీ పాష్, ఎండీ చాంద్, ఎండీ మూసాద్, మసీదు కమిటీ సభ్యులు ఉత్సవంలో పాల్గొని పండుగను మరింత ఘనతగా మార్చారు. ఏరుకొండ రవీందర్ గౌడ్ నిస్వార్థ సమాజ సేవకు ప్రతి సందర్భంలో ముందుంటారు. ఆయన ప్రధాన లక్ష్యం స్థానికులను ఐక్యమత్యంతో,సాంస్కృతికంగా ఉత్సాహపరచడం. గ్రామంలోని విద్య, క్రీడా, మసీదు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన చర్యలు ప్రతిదీ ప్రామాణికతతో, ప్రజలకు పూదోటగా మారాయి. ఉత్సవంలో రవీందర్ గౌడ్ ప్రతి వర్గాన్ని భాగస్వామ్యంతో ఆహ్వానిం చి మానవీయ విలువలను ప్రోత్సహించారు. మసీదు కమిటీ నాయకులు, గ్రామ వృద్ధులు ఆయన నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, సాంస్కృతిక ఐక్యత, సామూహిక భాగస్వా మ్యాన్ని పెంపొందించడంలో ఆయన ప్రత్యేక పాత్రను గుర్తించారు. పండుగ కార్యక్రమాలు సంపూర్ణ ఆనందాన్ని కలిగించగా, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ఏరుకొండ రవీందర్ గౌడ్ కొనసాగిస్తున్న సేవా ప్రయాణం, గ్రామ అభివృద్ధికి ఆయన తీసుకునే చర్యలు యువతలో నాయకత్వాన్ని పెంపొందించే ఉదాహరణగా నిలుస్తున్నాయి.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించిన మంత్రి సీతక్క



**గంగారం అక్టోబర్ 19 (జనంసాక్షి):** గంగారం మండలం పూర్తిగా ఏజెన్సీ కావడం ఇక్కడ వ్యవసాయం వర్షాధార మీదనే ఆధారపడి ఉంటుంది కావున ఇక్కడి రైతులు మొక్కజొన్న పై ఎక్కువ ఆధారపడి వ్యవసాయాన్ని వారి యొక్క జీవనాన్ని కొనసాగిస్తారు ఇక్కడ రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో గంగారం మండలంలోని మర్రిగూడ గ్రామ పంచాయతీలో పిఏస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించినందుకు మంత్రి సీతక్కకీ గంగారం రైతులు రుణపడి ఉంటారని గంగారం మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు అన్నారు.

## డిజిటల్ మీడియా జర్నలిస్టుల సంఘ కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా మహంకాళి.వెంకటేశ్వర్లు



**తొర్రూరు , అక్టోబర్ 19 (జనంసాక్షి) :** పట్టణ కేంద్రంలోని డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమావేశం స్థానిక విశ్రాంతి భవనంలో సమావేశం జరిగింది .ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు వెల్తూరి పూర్ణచందర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో మీడియా తొర్రూరు మండల కమిటీ ఏర్పాటు చెయ్యడం జరిగింది.అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి వేర్పుల మహేష్, కోశాధికారిగా ధరావత్ రాజేందర్, ఉపాధ్యక్షులు పొన్నోజు యశ్వంత్, సహాయ కార్యదర్శి పొడకంటి శేఖర్, కార్యవర్గ సభ్యులు పబ్బోజు భరత్ కుమార్,మంగళపల్లి నాగరాజు, పున్నం సారయ్య,కొండ్లె ఉమేష్,ఎండి బషీర్ ఆరూరిరవి,కుంభం మహేష్ కుమార్ గౌడ్ ల ను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఎండి రహీం, రాయిశెట్టి ఉపేందర్, కే. శ్రీకాంత్ ,మడిపెద్ది కార్తీక్,పల్లె దేవేందర్,ఎం శ్రీనివాస్,ఎర్రుపుల రమేష్,కే.రమేష్, జే.వాసు, టి.హరీష్,ఓ.సైదులు,వి.మహేందర్, రాపోలు శ్రీనివాస్, నాళం శ్రీనివాస్ మొత్తం 25 మంది విలేకర్లు పాల్గొన్న సమావేశం కమిటీను ఎన్నుకొని విధి విధానాలు రూపొందించుకోవడం జరిగింది. ప్రజలకు వార్తలు చేరవేయడం లో డిజిటల్ మీడియా ముందంజలో ఉంటుందని అన్నారు.

### 27న కొమరం భీం జిల్లాలో

## మద్యం షాపులకు లక్కీడ్రా

- ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 19 (జనంసాక్షి):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లో మద్యం షాపులకు ఈనెల 27వ తేదీన లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి బి.జ్యోతి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 32 మద్యం షాపులకు 27 న ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ లో లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీ వరకు మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**టేకుమట్ల అక్టోబర్ 19 (జనంసాక్షి):** టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ వి గ్రామ నివాసి అయిన నాంపల్లి వీరేశం ఇద్దరు కూతుర్ల(ట్విన్స్) నిశ్చితార్థ వేడుకలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్ మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య మాజీ ఎంపీపీ బందెల నరేష్ నాయకులు పింగిలి వెంకటేశ్వర రెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ దొడ్ల కోటి,తోడేటి రవీందర్, కొండ్ర ఓదెలు, అచ్చ లచ్చయ్య, చెల్పూరి ఐలయ్య, గువ్వాడి లక్ష్మణ్, అల్లకొండ రాజేందర్ సందెల రాజయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**గణపురం, అక్టోబర్ 19 (జనంసాక్షి):** మండలంలోని లక్ష్మా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన గణపురం పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి నాయనమ్మ పోరెడ్డి సత్యమ్మ ఇటీవల మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులుమోతె కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మెన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఏడెల్లి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, దేవిశెట్టి రాంనర్సింహారావు, జక్కుల కొమురయ్య, మొగిలి, శ్రీనివాస్, ఒద్దుల లక్ష్మారెడ్డి, జన్ను సుమన్, పాల్గొన్నారు.

## దీపావళి పటాకుల షాపును ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు



**భూపాలపల్లి, అక్టోబర్ 19 (జనంసాక్షి):** దీపావళి పటాకుల షాపును ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ అంగడి మైదానం లో ఏర్పాటు చేసిన బాంబుల షాప్ క్రమ సంఖ్య 8 మహేందర్ ఫైర్ క్రాకర్స్ నీ ప్రారంభించిన భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు కటకం జనార్ధన్ ,పార్టీ జిల్లా నాయకులు సిగ్గం సిద్దు ప్రారంభించి వారి దగ్గర బాంబులు కొనుగోలు చేసి అమ్మకాలు బాగా జరగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీయు వజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య



**మల్హార్, అక్టోబర్ 19 (జనంసాక్షి):** మండల ప్రజలందరికి పిఏసి ఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురా రోగ్యాష్ట ఐశ్వర్యలతో ఆనందంగా, సురక్షితంగా దీపావళి పండు గను జరుపుకోవాలని ఆకాంక్షించారు.చిన్న పిల్లలు కాకరవత్తులు, టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దీపావళి వెలుగులు ప్రతి ఇంటికి సంతోషం, ఆరోగ్యం, ఆనందాన్ని నింపాలని కోరుకుంటూ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# క్రమశిక్షణ విజయానికి దారి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు
- క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

కాటారం, అక్టోబర్ 19 ( జనం సాక్షి): క్రీడా మైదానంలో చూపించే కృషి, క్రమశిక్షణ జీవితంలో కూడా విజయానికి దారి తీస్తుందని క్రీడాకారులనుద్దేశించి యువతకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో నిర్వహించిన డిపిఎల్-10 క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన విజేత జిసిపి టీం మరియు రన్నర్ అప్ హరీష్-11 టీం జట్లకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు బహుమతులు అందజేస్తూ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, పట్టుదల, జట్టు స్ఫూర్తి వంటి




విలువలను పెంపొందిస్తాయని అన్నారు. యువత దేశ భవిష్యత్తు అని, వారు చదువుతో పాటు క్రీడలలోనూ ప్రతిభ చూపి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అదే విధంగా యువత సామాజిక సేవ, ప్రజాసేవ రంగాల్లో ముందుకు రావాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు ప్రోత్సాహంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహాదేవపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కుంభం స్వప్న, కిసాన్ సెల్ అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి, మంథని నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మండల యూత్ అధ్యక్షులు చిటూరి మహేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి సిలిండర్ గ్యాస్ పంపిణీ



చింతలమానెపల్లి అక్టోబర్ 19 (జనంసాక్షి) : మండలం లోని డబ్బా గ్రామంలో శ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద వ్యవస్థాపక అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ చొరవతో డబ్బా గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలికి సిలిండర్ గ్యాస్ తో పాటు 30 కేజీల బియ్యం అందించి మానవత్వం చాటుకున్నారు.ఆదివారం రోజున.డబ్బా గ్రామానికి చెందిన పూసల జగదాంబ అనే వృద్ధురాలు నెల పెన్షన్ మరియు 6కిలోల రేషన్ బియ్యం తో జీవనం సాగిస్తుంది తన భర్త పూసల చంద్రయ్య గత కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు వీరికి సంతానం లేకపోవడంతో వృద్ధురాలు జగదాంబ ఒంటరిగా జీవిస్తుందివంట చేసుకోవడానికి కనీసం కట్టెల పొయ్యి కూడా లేక వంట చేసేవారులేక జగదాంబ అనే వృద్ధురాలు నానా ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని కాలని వాసులు ఎస్ఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ కి సమాచారం అందించారు విషయం తెలుసుకున్న యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ యూత్ సభ్యులతో గ్రామస్తులతో కలిసి అనాథ వృద్ధురాలికి గ్యాస్ సిలెండర్ తోపాటు 30 కేజీల బియ్యం అందించి మానవత్వం చాటుకున్నారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు

## దీపావళి శుభాకాంక్షలు



జిల్లా కలెక్టర్
నిర్మల్ రూరల్, అక్టోబర్19 (జనం సాక్షి) : దీపావళి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు,అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించిన ప్రతీకగా దీపావళిని జరుపుకుంటామని,ప్రతి ఇంటిలో ఆనందం, వెలుగు నిండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో సుఖశాంతులు,సమృద్ధి కలగాలని కోరుకుంటూ, టపాసులు పేల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.

# వెలుగు జిలుగుల దీపావళి

దీపావళి కంటే వారం రోజుల ముందు నుండే తమ దుకాణాలు, వ్యాపార సంస్థలు, ఇళ్లలో శుభ్రత కార్యక్రమాలు చేపడతారు. తమ వ్యాపారాలకు ఉపయోగించే పనిముట్లు, ఖాతా పుస్తకాలు లక్ష్మీదేవి దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు జరుపుతారు. మరోవైపు ఇళ్ళలో దీపాలంకరణలు, బొమ్మల కొలువులు, పువ్వుల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. దీపావళి దగ్గరికి వస్తుందనగానే మహిళలు అత్యంత ఉత్సాహంగా ఇంటిని ప్రత్యేకంగా అలంకరించుకోవడానికి బొమ్మల కొలువుల కోసం సిద్ధమవుతారు. మార్కెట్లోకి వివిధ రకాల ఆకృతులతో ఉన్న ప్రమిదలు అమ్మకానికి వస్తాయి.

**దీపావళికి ప్రమిదలు సిద్ధం...**

దీపావళికి వివిధ ప్రమిదలు, మార్కెట్లో సిద్ధంగా ఉన్నాయి. దేవతలతో లక్ష్మీ, గణేశుడు, ఓంకారం, స్వస్తిక్, జ్యోతి, ఆకు, చేయి, నమస్కారం, కన్ను, గోమాత, వసుదేవుడు, పార్వతి, సాయి, ఏనుగు, గొల్లభామ వంటి ఆకృతులతో పాటు వివిధ రూపాల్లో ఉన్న ప్రమిదలు లభిస్తున్నాయి. పుష్పాల ఆకృతిలో ఉన్న ప్రమిదలే కాకుండా పలు డిజైన్లలో తయారుచేసిన మట్టి, సీసపు ప్రమిదలు కూడా ఆకట్టుకుంటున్నాయి. వీటిని కొనేందుకు ప్రజలు ఆసక్తిని కనబరుస్తున్నారు.

**పూలకు భలే గిరాకీ...**

మార్కెట్లో వివిధ రకాల పూలు ఆకట్టుకుంటున్నాయి. బంతిపూలకు భలే గిరాకీ పెరిగింది. మార్కెట్లో కిలో బంతిపూలు రూ.100 నుండి 120 రూపాయల వరకు అమ్మకాలు చేపడుతున్నారు. మార్కెట్లో పూలరకాలను బట్టి ధరలు పలుకుతున్నాయి. ఇప్పటికే ప్రజలు వివిధ రకాల పూలను సేకరించి దీపావళి పండుగ వేడుకలకు సిద్ధం చేసుకున్నారు. ఎక్కడ చూసినా పూల కేంద్రాలు అమ్మకాలతో బిజీబిజీగా కనిపిస్తున్నాయి.

**టపాసుల దుకాణాలు సిద్ధం...**

దీపావళి పండుగను పురస్కరించుకొని టపాసుల దుకాణాలు కూడా వెలిశాయి. చిచ్చుబుడ్లు, కాకర వత్తులు, భూచక్రాలు, కుక్క షేర్లు, ఉల్లిగడ్డ బాంబులు, లక్ష్మీ బాంబులు, 100 వాల, 1000 వాల, తాటాకు బాంబులతోపాటు వివిధ రకాల టపాసులు దుకాణాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. టపాసులు కూడా వివిధ రకాలను బట్టి మార్కెట్లో ధరలు పలుకుతున్నాయి. గతేడాది కంటే ఈ ఏడాది టపాసులకు రేట్లు అధికంగా ఉండడంతో కొనుగోలు చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. కొందరు టపాసులు అని కొనుగోలు చేసుకుని పేల్చడానికి సిద్ధం అయ్యారు.

## సాయిబాబా ఆలయంలో దీపోత్సవం



నిర్మల్ రూరల్, అక్టోబర్19(జనం సాక్షి) :దీపావళి పండుగను పురస్కరించుకొని గండి రామన్న సాయిబాబా ఆలయంలో ఆదివారం దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాయి దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు.ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దీపావళికి సాయిబాబా ఆలయంలో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు జిందం గోవర్ధన్, ఉప్పుల నందు,మహిళలు పాల్గొన్నారు

## బీసీ జెఏసి బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు




గణపురం, అక్టోబర్ 19 (జనం సాక్షి): శనివారం 18న బీసీ జెఏసి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా తలపెట్టిన బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భూపాలపల్లి బీసీ జేఏసీ మహిళా అధ్యక్షురాలు మేకల రజిత అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ అన్ని కుల సంఘాలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు బంద్ కు సంఘీభావం తెలిపారని అదేవిధంగా వివిధ శాఖల అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందజేశారని వారందరికీ బీసీ చేసి రుణపడి ఉంటుందని రజిత అన్నారు. రాబోయే రోజుల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన కోసం అందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## అకాల వర్షానికి నేలమట్టమైన వరి

పెద్దవంగర అక్టోబర్ 19(జనం సాక్షి ) అకాల వర్షానికి నేలమట్టమైన వరి ఆదివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి మండల కేంద్రంలో శివారులో బొత్తల్ తండా చెందిన జాటోద్ వెంకన్న జాటోద్ రవి, మూడు ఎకరాలు వరి నేలకు ఒరిగింది ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని రైతులు కోరారు..

## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి

స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 19 ( జనం సాక్షి ) : మండలంలోని తాటికొండ గ్రామంలో మారపాక రవి, మారపాక అన్వేష్ ,పండుగ రాజు , తెల్జూరి ఎల్లమ్మ ఇటీవల కాలంలో వేర్వేరు కారణాలతో మృతి చెంద దం జరిగింది.విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి గ్రామానికి చేరుకు ని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఒక్కో కుటుంబానికి 5 వేల చొప్పున 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్య క్షుడు ఎడమ కట్టమల్లు, మాజీ ఉపసర్పంచ్ మారపా క రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్క శ్రీనివాస్, సీతారామచంద్రస్వామివారి దేవస్థానం చైర్మ న్ పండుగ బద్రి,మరపాక శ్రీనివాస్,ఎడమ గట్టయ్య , బర్మ మల్లేష్ ,గుండె యాదగిరి , మారపాక ప్రభాకర్, మారపాక రాజు ,పాలకుర్తి నాగరాజు, ఎడమ రమేష్, తాటికొండ సంపత్,బలిజ రాజు ,దామెర శ్రీను,బొల్లం నాగరాజు ,మేకల అనిల్ ,పులి రవి , కాసర్ల తిరుమలే ష్ మృతుల కుటుంబ సభ్యులు కులస్తులు తదితరు లు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

- నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్

ఖానాపురం, అక్టోబర్ 19 (జనంసాక్షి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషిచేసి గ్రామాల్లో గులాబీ జెండాను ఎగురవేయాలని నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం ఖానాపురం మండలంలోని అశోక్ నగర్ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముచ్చ యాదగిరిరావు అధ్యక్షతన పాకాల లో సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎన్నికల కమిటీ కన్వీనర్ ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్యలు హాజరై వారు మాట్లాడారు. స్థానిక సంస్థ ఎన్నికలలో పార్టీని గెలిపించి విజయకేతనం ఎగర వెయ్యాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్



ప్రెసిడెంట్ రామ సహాయం ఉపేందర్ రెడ్డి, మండల కార్యదర్శి బండి వెంకన్న, సీనియర్ నాయకులు జినక వెంకటయ్య, మడి పెద్ది రమేష్, గోవింద రాంబాబు, యూత్ అధ్యక్షుడు నోముల నరేష్, కుంట నరేష్, నూకల మహేష్, రాపాక సురేష్, మేకల సురేష్, మధు, తన్నీరు రాకేష్, పరీశాల సురేష్ లింకలపెల్లి కుమారస్వామి అలవాల కుమారస్వామి పాల్గొన్నారు.